# జేఎన్‌టీయూలో ధ్రువపత్రాల పరిశీలన

**కూకట్‌పల్లి:** జేఎన్‌టీయూ పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశానికి అర్హత సాధించిన అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాల మరో విడత పరిశీలన ఫ్యాకల్టీతో నిర్వహిస్తున్నారు. వర్సిటీలో పార్ట్‌టైం, ఫుల్‌టైం, ఇండస్ట్రియల్ ఎగ్జిక్యూటివ్స్ విభాగాల్లో పీహెచ్‌డీ కోసం 998మంది దరఖాస్తు చేసుకోగా.. 694మంది అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఇటీవల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించగా.. 471మంది మాత్రమే హాజరయ్యారు. అయితే తుది ఇంటర్వ్యూలకు ముందు మరోవిడత వారి ధ్రువపత్రాల పరిశీలనను ఫ్యాకల్టీతో చేపట్టారు. జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ పర్యవేక్షణలో ఈ తనిఖీలు జరుగుతున్నాయి. అన్నీ సక్రమంగా ఉన్నాయా? లేదా? అన్నది పరిశీలించిన తర్వాతనే తుది ఇంటర్వ్యూలకు అర్హులను పిలవాలని నిర్ణయించారు. ఈ నెలాఖరులోగా ఇంటర్వ్యూలు నిర్వహించాలన్న ఆలోచనలో అధికారులు ఉన్నారు.